# రాజైన దావీదు ఒక చెడు అలవాటును జయించాడు

## వారి జీవితంలో పాపం యొక్క శక్తిని దేవుడు ఎలా విచ్ఛిన్నం చేస్తాడో పిల్లలకు బోధించండి

**ప్రార్థన :** దేవా! తమ జీవితాలలో మొదలౌతున్న ప్రమాదకరమైన చెడు అలవాట్లను పిల్లలు అధిగమించడానికి ఈ అధ్యయనం సహాయపడేలాచేయి.

**2 సమూయేలు 11వ అధ్యాయం మరియు 12:1-23** చదివి దావీదు జీవితంలో వ్యభిచారం యొక్క శక్తిని దేవుడే విధంగా నిర్మూలించాడో బోధించడానికి సిద్ధపడండి.

ఒక పెద్ద బిడ్డ (అబ్బాయి లేదా అమ్మాయి) ఈ కథను చెప్పాలి లేదా చదివి వినిపించాలి. తర్వాత 2 సమూయేలు 11:1-17 నుండి క్రింది **ప్రశ్నలడగండి.** *(ప్రతి ప్రశ్న తర్వాత జవాబు సూచించబడింది)*



- రాజు తీసుకొనినది ఏది తనది కాదు. *(4వ వచనం చూడండి. తనకేది ఇష్టమైతే, ఏది నచ్చితే దాన్ని తీసుకోవడానికి దావీదు అలవాటు పడ్డాడు. ఎందుకంటే అతడు రాజు గనుక. ఇది ఒక పాపపూరిత అలవాటు దాని ఫలితంగానే అతడు వ్యభిచారం చేశాడు)*
- రాజైన దావీదు ఊరియాను మోసగించడానికి ఎలా ప్రయత్నించాడు? *(8వ వచనం)*
- దావీదు చేసిన ఒక్క పాపం మరిన్ని పాపాలకు ఎలా దారి తీసింది? *(13, 14 వచనాలు చూడండి. చాలాసార్లు మనం ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి మరిన్ని ఘోరమైన తప్పులు చేస్తాం. దావీదు తన వ్యభిచారాన్ని కప్పిపుచ్చుకోవడానికి అబద్ధమాడాడు, హత్య చేశాడు)*

**2 సమూయేలు 12:1-14 నుండి ప్రశ్నలు**

- దావీదు తన పాపాన్ని గుర్తించగలుగునట్లు అతనికి నాతాను ఏం చెప్పాడు? *(1వ వచనం చూడండి అతడొక కథ చెప్పాడు. మన పాపాన్ని మనం గుర్తించగలిగేలా సహాయపడడానికి, మన కొరకు ప్రార్థించడానికి మరియు మన పనులకు మనమే బాధ్యత వహించాలని మనలను అంగీకరింపజేయడానికి దేవుడు చాలాసార్లు జ్ఞానంగల వారిని వాడుకొంటాడు)*
- దేవుడు దావీదు జీవితంలోని పాపపుశక్తిని ధ్వంసం చేయడానికి ముందు అతడేం చేయవల్సి వచ్చింది? *(13వ వచనం)*
- దేవుడు దావీదును క్షమించాడా? *(13వ వచనం)*
- దావీదు చేసిన పాపం యొక్క ఫలితమేమిటి? *(14వ వచనం)*

దావీదు మరియు బత్షెబల కథను నాటికగా ప్రదర్శించండి.

- ఆరాధనను నడిపించే ముఖ్యనాయకునితో సంప్రదించి పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు ప్రదర్శనలో సహాయపడాలి.
- పెద్ద పిల్లలు క్రింది పాత్రలు ధరించాలి, **నాతాను, దావీదు, బత్షెబ, ఊరియా** మరియు **కథకుడు.**

  **కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఎప్పుడు ఏంచేయాలో ఏంచెప్పాడో సూచించాలి.
- చిన్న పిల్లలు క్రింది పాత్రలు ధరించాలి, **విలుకాడు, ధనవంతుడు, పేదవాడు, పెంపుడు** గొర్రె మరియు **గొర్రెలు.**
- ఈ నాటికను సాధ్యమైనంత తక్కువ సంభాషణలతో ప్రదర్శించండి.
- ఒకవేళ మీ సహవాసంలో తక్కువ మంది సభ్యులుంటే గొర్రెల పాత్రలు తీసివేయండి చాలా గొర్రెలున్నాయని కథకుడు చెప్తే చాలు.

**కథకుడు :** 2 సమూయేలు 11:1–17 నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి తర్వాత “దావీదు తనలో తాను ఏదో అనుకొంటున్నాడు వినండి” అనాలి.

**దావీదు :** గర్వంగా చుట్టూ పరికించి చూసి “ నేను రాజును, నాకేం ఇష్టమైతే అది చేయగలను. నాకేది కావాలంటే దాన్ని పొందగలను”.

**బత్షెబ :** దావీదు ముందు నుండి నడుచుకొంటూ వెళ్ళాలి. తర్వాత చేతులు కడుక్కొన్నట్టు చేయాలి.

**ఊరియా :** బెత్షెబ ప్రక్కన నిలబడి ఎటో చూస్తుండాలి. బత్షెబ వైపుకు గానీ, దావీదు వైపుకు గానీ కాదు.

**దావీదు :** బత్షెబను చూస్తుండాలి తర్వాత ఎవరైనా చూస్తున్నారా అని అటూ, ఇటు చూసి బెత్షెబను చూస్తూ రమ్మనట్టుగా చేతితో సైగ చేయాలి.

**బత్షెబ :** దావీదు దగ్గరికెళ్తుంది. ఇద్దరు కలిసి అక్కడి నుండి వెళ్ళిపోతారు.

**విలుకాడు :** ఊరియా మీదికి బాణాలు వేసినట్టు నటిస్తాడు. (వెనుక నుండి ఎవరైనా బాణం వేసిన శబ్దం చేయాలి)

**ఊరియా :** పెద్దగా కేకవేస్తూ గుండెను చేత్తో పట్టుకొని, బాధతో విలవిలలాడుతున్నట్టుగా నేలమీదపడి, చనిపోయినట్టుగా కదలకుండా ఉండాలి.

**కథకుడు :** 2 సమూయేలు 12:1–14 నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి. తర్వాత “ప్రవక్తయైన నాతాను రాజైన దావీదుకు ఏమో చెప్తున్నాడు వినండి” అనాలి.

**నాతాను :** “దావీదు మహారాజా మీకొక కథ, వివరిస్తాను వినండి!”

**పెంపుడు గొర్రె :** మోకాళ్లు మీద వంగి చేతులు నేలపై ఉంచి గొర్రెలా తన యజమానియైన పేదవాని వద్దకు వెళ్ళాలి.

**పేదవాడు :** “నా చక్కని చిన్ని గొర్రె” అంటూ ముద్దు చేయాలి.

**గొర్రెలు :** ధనవంతుని చుట్టూ చేరాలి.

**ధనవంతుడు :** గట్టిగా గొర్రెలను లెక్కించాలి. తర్వాత నేను తినడానికి ఒక గొర్రె కావాలి. అంటూ పేదవాని గొర్రెను వేలెత్తి చూపిస్తూ అదైతే బాగుంటుంది!” అనాలి క్రూరంగా తర్వాత వెళ్ళి ఆ చిన్ని గొర్రెను ఎత్తుకొని వచ్చి వధించినట్టు నటించాలి.

**నాతాను :** రాజా! నీవు చేసింది కూడ ఇదే. నీది కాని దానిని నీవు తీసుకొన్నావు. నీవు మరణ పాత్రుడవు” అనాలి.

**రాజైన దావీదు :** దేవా నేను ఘోర పాపం చేశాను! (నాతానుతో) ఈ పాపం నా జీవితంలో రోజు రోజుకూ పెరిగిపోతుంది. కాని ఇప్పుడు నా జీవితంలో దాని శక్తిని నిర్మూలించడానికి దేవుడు నిన్ను వాడుకొన్నాడు. ఇప్పటి నుండి నేను ఆ తప్పుచేయకుండా జాగ్రత్తగా నడుచుకొంటాను.

**నాతాను :** దేవుడు నీ పాపం క్షమిస్తాడు. కాని నీ పాపం చెడ్డ ఫలితాలనిస్తుంది. బత్షెబకు పుట్టబోయే బిడ్డ మరణిస్తుంది.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను కూడా వారు పెద్ద వారిని అడగవచ్చు.

పూల మొక్కల మధ్య ఒక ముండ్ల చెట్టు పటం గీయండి పిల్లలు దానిని చూస్తూ వారు కూడా గీయాలి.



ఆ తర్వాత ఆరాధన సమయంలో వారు ఆ పటాలను పెద్దలకు చూడించాలి.

ఒక తోటలోని పూల మొక్కల మధ్య మొలిచే పిచ్చి మొక్క తోట అంతా ఎలా వ్యాపిస్తుందో ఇంకా అనేక మొక్కలనెలా పుట్టిస్తుందో అలాగే పాపం కూడా మనం దానిని అంతమొందించడానికి ప్రయత్నించకపోతే పెరుగుతుందని వివరించాలి. దేవుడు పాపం యొక్కశక్తి నుండి మనలను విడుదల చేస్తాడు. అయితే ఆయనలా చేయాలంటే మనం మన పాపాలను బట్టి పశ్చాత్తాపపడాలి మరియు క్షమించమని ఆయనను వేడుకోవాలి.

**చర్చ :** ఇతరుల జీవితాలలో వివరించే ఉదాహరణలు పిల్లలుగానీ పెద్దలుగానీ చెప్పాలి.

**కవిత :** కీర్తన 51:14-17 నుండి ఒక బిడ్డ ఒక వచనం చొప్పున నలుగురు పిల్లలు నాలుగు వచనాలు కంఠతా చెప్పాలి.

51వ కీర్తనలోని అంశాలను ఆధారం చేసుకొని పెద్ద పిల్లలు కవితలను లేదా పాటను వ్రాయాలి.

**కంఠత వాక్యం :** కీర్తన 51:12

**ప్రార్థన :** దేవా మా జీవితాలలో కొన్నిసార్లు కొన్ని పాపాలు రోజు రోజుకూ పెద్దవవుతూ ఉంటాయి. వాటి శక్తిని నిర్మూలించడంలో మేము విఫలమౌ తుంటాము. వాటిని గూర్చి పశ్చాత్తాపపడడానికి మరియు వాటికి దూరంగా ఉండడానికి జ్ఞానులు అనుభవజ్ఞులైన వారి సలహాలను పాటించడానికి సహాయం చేయి. పవిత్రమైన జీవితం జీవించడానికి నీ శక్తిని దయచేయి. యేసు నామంలో వేడుకొంటున్నాం. ఆమేన్.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net